


సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 11 ఫిబ్రవరి 2026

పేజీలు 8



APPSC గ్రూప్ -I,II ఫలితాలు

## ఉద్యోగస్తులకే .. ఉద్యోగాలు..!!

## INTERMEDIATE MODEL PAPER ★ Commerce




తెలంగాణా ఎకానమి

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



జాగ్రఫీ




బయాలజి

# APPSC గ్రూప్ -I, II ఫలితాలు

# ఉద్యోగస్తులకే .. ఉద్యోగాలు..!!

**పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే అభ్యర్థులు పదేళ్ళు చదవాలా...? ఫ్రెషర్స్ జాబులు సాధించలేరా...? ఉద్యోగస్థులే మళ్ళీ పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధిస్తున్నారా..? ఇటీవల ఫలితాలు వెలువడిన గ్రూప్-1, గ్రూప్-2లు ఇవే చెబుతున్నాయా? ఈ నాలుగు ప్రశ్నలు లక్షలాదిగా ప్రిపేరవుతున్న పోటీ పరీక్షార్థులను వేధిస్తున్న ప్రశ్నలు. పోటీ పరీక్షలు రాసి జాబ్ కొట్టాలంటే ఇంతటి త్యాగాలు చేయాలనా? అనేది యువత ప్రశ్న. ఇపుడు పై ప్రశ్నలలోని సాధ్యాసాధ్యాలను చూద్దాము.**

**పదేళ్ళు చదవాలా..? :**

ఇది మొదటి ప్రశ్న. ఇక్కడ రెండు విషయాలున్నాయి. ఒకటి, మన ఐక్యూ పై ఆధారపడి ఉంది. రెండవది ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్‌లపై ఆధారపడి ఉంది. గట్టిగా చెప్పాలంటే పోటీ పరీక్షల్లో ఐ.క్యూ అవసరమే. కానీ క్రమశిక్షణగా, ప్లాన్ చేసుకొని హార్డ్ వర్క్ చేయగలిగిన మైండ్‌సెట్ ఉన్న వారికి పదేళ్ళు అవసరం లేనే లేదు. ఒక ఐదేళ్ళ టర్మ్‌లో ప్రభుత్వం ఒక మూడు నోటిఫికేషన్‌లు ఇచ్చిందనుకోండి. మన ప్రతిభాపాటవాలను మరియు అదృష్టాన్ని కూడా పరీక్షించుకోవచ్చును. నోటిఫికేషన్‌లకు సంబంధించి కేసులు పడి విపరీతమయిన కాలయాపన జరిగిందనుకోండి. అపుడు సంవత్సరాల కాలయాపనను లెక్కించడమూ కష్టమే. రీసెంట్ గ్రూప్-1 మరియు గ్రూప్-2లు 2023లో వచ్చిన నోటిఫికేషన్‌లు. అంటే ఈ పరీక్షల అంతిమ ఫలితాలు వెలువడటానికి నాలుగేళ్ళు పట్టింది. అంటే అంతకుముందు ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ళు (2023కి పూర్వం) నోటిఫికేషన్‌లు లేవు. కనుక ఆ ఐదేళ్ళ కాలం, ఈ నాలుగేళ్ళ కాలం వెరసి తొమ్మిది సంవత్సరాలు ఉద్యోగార్థులు ఎదురు చూడవలసి వచ్చింది.

ఈ సమయం చాలా పెద్దది. కనుకనే ప్రతి ఏటా జాబ్ కాలండర్ ఇస్తామంటున్నారు. ఇలా ఇచ్చేస్తే ఒక రెండో లేదా మూడో ఎటెమ్ట్‌లు ఇచ్చేసి జాబ్ రాకపోతే వేరే ఫీల్డ్‌కి వెళ్ళిపోవడానికి అవకాశం ఉంటుంది. కనుక నేను చెప్పేదేమంటే ప్రభుత్వాలు ఒక విధానం లేకుండా చేస్తోన్న తప్పుల వల్ల ఏళ్ళకు ఏళ్ళు పడుతున్నాయి. లేకపోతే పదేళ్ళు అవసరమే లేదు. సివిల్స్ లాగా వెళ్ళిపోవచ్చు.

**ఫ్రెషర్స్ జాబులు సాధించలేరా? :**

ఇటీవలి గ్రూప్-1, గ్రూప్-2 ఫలితాలు ఇదే విషయాన్ని చెబుతున్నాయి. ఫ్రెషర్స్ చాలా తక్కువగా ఎంపిక కాబడినారు. ఎంపికయిన వారిలో కొంత మంది ఉన్నత ఉద్యోగాలు కొట్టినప్పటికినీ, చాలమంది ఫ్రెషర్స్ ఎ.ఎస్.ఓ. జాబులు సాధించారు. కానీ గట్టిగా మంచి గైడెన్స్ తీసుకొని, మంచి పుస్తకాలు చదివి, పాజిటివిటితో ఉన్నవారు జాబులు కొట్టగలిగారు. వారు ఫ్రెషర్స్ అయినప్పటికినీ ఫ్రెషర్స్‌లో రెండు రకాలుగా ఉంటారు. ఒకటి ఏం చదవాలి? ఎలా చదవాలి? అనే సందిగ్ధత వల్ల వెనుకబడుతుంటారు.



రెండోది ఏమీ ఆలోచించకుండా చక్కగా చదువుకుంటూ పోయి, ఉద్యోగం సాధించేవారూ ఉంటారు. మూడు- సోషల్ మీడియా ప్రభావంతో రాంగ్ డైరెక్షన్‌లోకి వెళ్ళినవారు, అస్తవ్యస్తంగా ప్రిపరేషన్ చేసేవారు. మంచి గైడెన్స్, సీనియర్ల సలహాలు, మంచి ఫాకల్టీ, మంచి ప్రణాళిక ఉంటే ఫ్రెషర్స్ కూడా జాబ్ కొట్టడం సులువయిన పనే ఇది. దీనికి తోడు ఫ్రెషర్స్‌కి ఆర్థిక స్థితిగతులు కొంత బాగుంటే మరింతగా బలంగా ప్రిపేరవ్వవచ్చు. ఫ్రెషర్స్ జాబ్ కొట్టడమనేది వారి బలమయిన కాంక్షపై ఆధారపడి ఉంటుంది. అనుకుంటే జరగనిది ఏదీ లేదు కదా!.

**ఉద్యోగస్థులకే ఉద్యోగాలు వస్తాయా? :**

మొన్నటి గ్రూప్-1, గ్రూప్-2 ఫలితాల్లో కనపడిన ఒక నూతన ఒరవడి ఉద్యోగస్థులే ఎక్కువగా ఉద్యోగాలు కొట్టారన్నది. ఇది నిజం కూడా. ఉద్యోగస్థులకి మళ్ళీ పరీక్షలు రాసి జాబ్ కొట్టడానికి ఉన్న అవకాశాలను మనం గమనించితే, ఒకటి ఆర్థికంగా ఇబ్బంది ఉండకపోవడం, రెండు - ఒకటికి రెండు సార్లు పరీక్షలు రాసిన అనుభవం ఉండడం, మూడోది, వేసుకునే ప్రణాళిక పర్‌ఫెక్టుగా ఉండడం - ఇవి కలిసివచ్చే అంశాలు. ఉద్యోగస్థులకీ తమ ప్రిపరేషన్‌లో కష్టాలు కూడా ఉన్నాయి. నేడు ఒక సర్కారీ నౌకరీలో అస్సలు సమయం ఉండటంలేదు. ఎంత బిజీ అంటే ఇంటికి వచ్చిన తరువాత కూడా ఆఫీసు పని ఉంటుంది. ఎందుకంటే ఈ డిజిటల్ వరల్డ్‌లో ఒక కార్యస్థానం అంటూ లేకుండా పోయింది. ఎపుడు పడితే అపుడు వాట్స్‌అప్‌లో ప్రభుత్వానికి చెందిన ఏదో ఒక పని చేయవలసి ఉంటుంది. గూగుల్ షీట్లు నింపడం, లింకులు ఓపెన్ చేసి ఫిలప్ చేయడం... ఇలా ఒక డజను పైనే వర్కు ఉంటాయి. వాటికి టైమ్, టార్గెట్ ఉంటుంది. ఆ లోపల అది ఫినిష్ చేయవలసి ఉంటుంది. ఒకవేళ చేయలేకపోతే లేదా చేయకపోయినా ఆ పనికి చెందిన ఏక్సెస్‌బిలిటి ఉండదు, తీసేస్తారు. మళ్ళీ మనం రిక్వెస్ట్ చేసి యాక్సెసబిలిటి తీసుకోవాల్సి ఉంటుంది. ఇది పెద్ద ప్రహసనం. నిత్యం ఇలాంటి వాటితో ఉద్యోగస్థులు సతమతం అవుతుంటారు. పుస్తకం తెరిచి ప్రిపరేషన్ చేయాలంటే మూడ్ ఉండాలి. ఇలాంటి పనుల వల్ల ప్రిపరేషన్ అవ్వాలన్న పరిస్థితి రాదు. కానీ ఇంతటి హెక్టిక్ షెడ్యూలులో కూడా జాబ్ కొట్టకలిగారంటే ఉద్యోగస్థులకి హాట్సాఫ్ చెప్పాలి. బహుశా వారు ఎంతటి నిద్రను, త్యాగం చేసారో వారికి ఎందరు సహకరించారో అందరికీ సహాయం చేసిన వారికి ఆ దేవుడు సాయం చేసాడు. నిజానికి చాలామంది ఉద్యోగం చిన్నదో, పెద్దదో ఇక చాల్లే అని సర్దుకుపోతుంటారు. ఇక ఇది చాలు, మనకింతే రాసిపెట్టి ఉంది అని రాజీపడి బతుకుతుంటారు. కానీ రత్నాల్లా మెరవాలంటే మన తలరాతను మనమే మార్చుకోవాలి. దేవుడు సంతకం పెట్టేసారు.

**త్యాగాలు చేయాలా? :**

ఏం చేస్తాం? ఏం త్యాగం చేస్తాం? సంవత్సరాలను త్యాగం చేయాలి. అదే పెద్ద బాధ. అంతేకాదు, హెల్త్ జాగర్తగా చూసుకోవాలి. అనవసరమయిన ఆందోళనకి లోను కాకూడదు. నెగిటివ్ అప్రోచ్‌కి వెళ్ళవద్దు. నిద్ర లేని రాత్రులు గడుపుతాము అంటే, అది లక్ష్య సాధన కొరకే కదా! కాకపోతే కొన్ని కోర్కెలు కంట్రోల్ చేసుకోవాలి. అనుకున్న చోటికెల్లా వెళ్ళలేము. ఎందుకంటే చదువుకోవటానికి సమయం ఉండదు. అనంతమయిన ఆకాశానికి కూడా హద్దులు ఉన్నట్లు మన కోరిక ఆకాశమంత కాదు గాని, దీని సాధనకు హద్దులు తప్పవు. కొన్ని పరిమితులు అంతకన్నా తప్పవు. కొన్ని కావాలంటే కొన్ని వదులుకోవాలి. అన్నీ కావాలంటే మాత్రం కుదరదు.

ఇంత మేటర్‌ని మనం చెప్పుకున్నాము కదా! మరి మీరు నన్నొకమాట అడగవచ్చు. సర్, మొదటిది, సర్కారీ నౌకరీకి ప్రయత్నం చేయాలనా? లేక ప్లాన్‌బీకి వెళ్ళాలా? మీ ఓటు దేనికి అని మీరడగవచ్చు. నా ఓటు మాత్రం మొదటి దానికే... (మళ్ళీ కలుద్దాం)



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# యూపీఎస్సీ సివిల్స్ నోటిఫికేషన్ - 2026

భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉద్యోగాలకు ఎంపికకోసం నిర్వహించే సివిల్ సర్వీసెస్- 2026 నోటిఫికేషన్ వెలువడింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 933 ఖాళీలను భర్తీ చేస్తారు. ప్రిలిమినరీ పరీక్ష 2026 మే 24న జరుగుతుంది. మెయిన్ పరీక్ష 2026 ఆగస్టు 21న ప్రారంభమవుతుంది. డిగ్రీ ఉత్తీర్ణత కనీస విద్యార్హత. వివరాలకు యూపీఎస్సీ వెబ్‌సైట్ /https://upsconl-ine.nic.in/ చూడండి.

**ఫీజు వివరాలు**

SC, ST, మహిళా అభ్యర్థులు (అన్ని వర్గాలు), PwDలకు ఫీజు లేదు. ఇతరులు 100 రూపాయల ఫీజు చెల్లించాలి.

**ఎంపిక ప్రక్రియ**


సివిల్ సర్వీసెస్ పరీక్షను మూడు దశలలో (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ) నిర్వహిస్తారు.

**ప్రాథమిక స్థాయి పరీక్ష**

సివిల్ సర్వీసెస్ మరియు ఫారెస్ట్ సర్వీసుకి కలిపి ప్రాథమిక స్థాయిలో ఒకే పరీక్ష ఉంటుంది, మెయిన్స్ మాత్రం వేరు వేరుగా ఉంటాయి.

**ప్రిలిమినరీ పరీక్ష (ప్రిలిమ్స్)**

❖ ఆబ్జెక్టివ్ తరహా పరీక్ష (రెండు పేపర్లు: జనరల్ స్టడీస్,




CSAT) ఇది మెయిన్స్ పరీక్షకు స్క్రీనింగ్ పరీక్ష. తుది మెరిట్ జాబితాలో మార్కులు లెక్కించబడవు.

**ప్రధాన పరీక్ష (మెయిన్స్)**

❖ ఈ రాత పరీక్షలో 9 పేపర్లు (ఎస్సే, జనరల్ స్టడీస్ మరియు ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్స్) ఉంటాయి. ఈ మార్కులను తుది ర్యాంకింగుకు లెక్కిస్తారు.

**వ్యక్తిత్వ పరీక్ష (ఇంటర్వ్యూ)**

❖ వ్యక్తిత్వం, నాయకత్వ నైపుణ్యాలను అంచనా వేయడానికి నిర్వహిపాకతరు. మెయిన్స్, ఇంటర్వ్యూ స్కోర్ల ఆధారంగా తుది మెరిట్ జాబితా తయారు చేస్తారు.

**రిపీటర్స్‌కు చెక్**

ఉద్యోగం చేస్తూ మరింత మెరుగైన ర్యాంక్ లేదా నచ్చిన కేడర్ కోసం మళ్ళీ రాసే అభ్యర్థుల సంఖ్య ఇటీవలి కాలంలో గణనీయంగా పెరిగింది. దీంతో కొత్త అభ్యర్థులకు అవకాశాలు తగ్గుతున్నాయనే విమర్శల నేపథ్యంలో యూపీఎస్సీ కొన్ని చర్యలు తీసుకుంది.

ప్రస్తుతం ఐఏఎస్, ఐఎఫ్ఎస్ సర్వీసుల్లో ఉన్నవారు 2026 పరీక్షకు హాజరయ్యేందుకు అర్హులు కారు. ప్రిలిమినరీ పరీక్ష తర్వాత IAS లేదా IFS కు నియమితులైతే వారు ప్రిలిమ్స్ లో అర్హత సాధించినప్పటికీ మెయిన్స్ దశలో హాజరు కావడానికి అర్హులు కారు. మెయిన్స్ పరీక్షలు ప్రారంభమైన తర్వాత కానీ, ఫలితాలు ప్రకటించే ముందుగానీ, ఎంపికైతే వారు CSE 2026 ఫలితాల ప్రకారం ఏ సర్వీస్/పోస్ట్ కు పరిగణించబడరు. ఇప్పటికే ఎంపికైన లేదా IPSకి నియమించబడిన అభ్యర్థులు CSE-2026 పరీక్ష ద్వారా మళ్ళీ అదే సేవను ఎంచుకోవడానికి అర్హులు కారు. CSE 2026లో IPS లేదా సెంట్రల్ సర్వీస్ గ్రూప్ A కి కేటాయించబడిన అభ్యర్థులు తదుపరి CSE-2027 పరీక్షకు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. అయితే సంబంధిత అథారిటీ నుంచి ట్రైనింగ్లో చేరడంపై ఒకసారి మినహాయింపు పొందితే, వారు వెంటనే తదుపరి సీఎస్ఈ-2027 పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంటుంది.

❖ ఈ ఏడాది నుంచి పారదర్శకత కోసం అభ్యర్థులు పరీక్షా వేదిక వద్ద తప్పనిసరిగా ముఖ ధృవీకరణ చేయించుకోవాలి. ప్రామాణీకరణ కోసం అభ్యర్థులు తమ ఆధార్ కార్డును ID పత్రాలుగా ఉపయోగించాలి.

❖ ప్రిలిమ్స్ ఆన్సర్ కీపై అభ్యంతరాల గడువును కూడా యూపీఎస్సీ ఏడు రోజుల నుండి ఐదు రోజులకు తగ్గించింది.

# తెలంగాణా ఎకానమి

## TGPSC గ్రూప్-1, 2, JL, DL

## గుల్లామక్తా, బెలాయి, సర్వేఖాస్ అనేవి దేనికి సంబంధించినవి..?

**1. మెదక్ చర్చిని ఏ కాలంలో నిర్మించారు?**
ఎ. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో
బి. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో
సి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో
డి. భారత స్వాతంత్ర్యం తరువాత

**2. నేషనల్ ఈక్విటి ఫండ్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేసారు?**
ఎ. 1995 బి. 1997
సి. 1985 డి. 1987

**3. కెబిఆర్ నేషనల్ పార్క్‌ను ఎప్పుడు స్థాపించారు?**
ఎ. 1992 బి. 1993
సి. 1994 డి. 1995

**4. జూరాల ప్రాజెక్టు గూర్చి సరైనది ఏది?**
ఎ. దీనిని ప్రియదర్శిని ప్రాజెక్టు అని కూడా అంటారు.
బి. దీనిని 1995లో ప్రారంభించారు
సి. ఇది తెలంగాణాలోని ఒకే హైడ్రో ఎంట్రిక్ ప్రాజెక్టు
డి. పైవన్నీ

**5. ములుగులోని రామప్ప దేవాలయం ప్రపంచ వారసత్వ ప్రదేశంగా యునెస్కో గుర్తించిన సంవత్సరం?**
ఎ. 2020 బి. 2021
సి. 2022 డి. 2023

**6. ఆర్‌బిఐ యాక్ట్ 1934 ప్రకారం 2వ షెడ్యూల్‌లో నమోదు అయిన బ్యాంకులను ఏమంటారు?**
ఎ. షెడ్యూలు బ్యాంకులు
బి. నాన్ షెడ్యూలు బ్యాంకులు
సి. వాణిజ్య బ్యాంకులు డి. జాతీయ బ్యాంకులు

**7. దక్షిణ మధ్య రైల్వే నినాదం?**
ఎ. సర్వీస్ విత్ కమిట్‌మెంట్, ప్రొగ్రెస్ విత్ ప్రైడ్
బి. సేవ్ విత్ కమిట్‌మెంట్ ప్రోగ్రెస్ విత్ ప్రైడ్
సి. సేవ్ విత్ కామన్ ప్రోగ్రెస్ విత్ ప్రైడ్
డి. సర్వీస్ విత్ కామన్ ప్రోగ్రామ్ విత్ ప్రైడ్

**8. జాతీయ రహదారులు లేని జిల్లా**
ఎ. కరీంనగర్ బి. పెద్దపల్లి
సి. సిద్దిపేట డి. మంచిర్యాల

**9. క్రింది వానిలో ఆహార పంట కానిది?**
ఎ. జొన్న బి. మొక్కజొన్న
సి. పొగాకు డి. రాగులు

**10. గోధుమ ఏ కాలపు పంటకు ఉదాహరణ?**
ఎ. ఖరీఫ్ బి. రబీ
సి. జాయిద్ డి. పైవన్నీ

**11. మానేరు దేనికి ఉపనది?**
ఎ. గోదావరి బి. కృష్ణా
సి. మంజీరా డి. పెన్నా

**12. క్రింది వానిలో సరైనది ఏది?**
ఎ. బిందుసేద్యం ద్వారా అల్పవృద్ధి పొందే జిల్లా కొమురంభీం
బి. తుంపర సేద్యం ద్వారా అల్ప లబ్ది పొందే జిల్లా మేడ్చల్ మల్కాజ్ గిరి
సి. ఎత్తిపోతల పథకాలు తక్కువ ఉన్న జిల్లా హన్మకొండ
డి. పైవన్నీ సరైనవే

**13. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణా ఏణామం అనే పుస్తక రచయిత?**
ఎ. శ్రీధర్‌రావు దేశ్‌పాండే బి. శ్రీధర్ దేశ్
సి. దేశ్ రావు డి. ఏదీకాదు



**14. క్రింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ. 10000 హెక్టార్ల కంటే ఎక్కువ ఆయకట్టు కలవి. భారీ నీటి పారుదల ప్రాజెక్టు
బి. 2000-10,000 హెక్టార్ల ఆయకట్టు గలవి - మధ్యతరహా ప్రాజెక్టు
సి. 2000 హెక్టార్ల కంటే తక్కువ ఆయకట్టు గలవి చిన్న తరహా నీటి పారుదల ప్రాజెక్టు
డి. పైవన్నీ సరైనవే

**15. క్రింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. అల్పంగా చెరువులు గల జిల్లా నిజమాబాద్
బి. అల్పంగా కాలువలు గల జిల్లా రంగారెడ్డి
సి. అల్పంగా దిగుడు బావులు గల జిల్లా నిజామాబాద్
డి. అల్పంగా గొట్టపు బావులు బోరుబావులు గల జిల్లా కరీంనగర్
ఇ. పైవన్నీ సరైనవే

**16. గోర్వాలా కమిటి సూచన మేరకు రాష్ట్ర సహకార వ్యవస్థలో ఎన్ని అంచెల పద్ధతికి ప్రాధాన్యత ఇచ్చారు?**
ఎ. 2 బి. 3 సి. 4 డి. 5

**17. క్రింది వాటిలో సంస్థాగత పరపతి మూలాలు కానివి ఏవి?**
ఎ. ప్రభుత్వం బి. సహకార సంస్థలు
సి. వాణిజ్య బ్యాంకులు
డి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
ఇ. వ్యాపరస్థులు

**18. క్రింది వాటిలో వ్యవసాయ పరపతి రకాలు ఏవి?**
ఎ. 12 నెలల నుండి 15 నెలలు గలవి - స్వల్పకాల పరపతి
బి. 15 నెలల నుండి 5 సం.లు గలవి - మధ్యకాల పరపతి
సి. 5 సం.ల నుండి 20/25 సం.లు గలవి - దీర్ఘకాల పరపతి
డి. పైవన్నీ

**19. జతపరచుము**
ఎ. జాగిర్దారు రద్దు చట్టం 1. 1985
బి. తెలంగాణ ఇనాంల రద్దు చట్టం 2. 1955
సి. ఇనాంల రద్దు చట్ట సవరణ 3. 1967
డి. ఇనాంల రద్దు సమగ్రమైన చట్టం 4. 1949
ఎ. 4,2,1,3 బి. 4,3,2,1
సి. 1,2,4,3 డి. 3,2,1,4

**20. 1961 భూగరిష్ట పరిమితి చట్టం ప్రకారం కనిష్ట భూమి, గరిష్ట భూమి ఎంత?**
ఎ. 10 ఎకరాలు - 34 ఎకరాలు
బి. 6 ఎకరాలు - 108 ఎకరాలు
సి. 12 ఎకరాలు - 324 ఎకరాలు
డి. 6 ఎకరాలు - 324 ఎకరాలు.

**21. ఏ కమిటి కౌలుదారుల స్థితిగతులను పరిశీలించుటకు ఏర్పడినది?**
ఎ. ఎమ్.ఎస్. బరూచీ కమిటి
బి. లింగప్ప కమిటి సి. స్వామినాథన్ కమిటి
డి. మోహన్ కందా కమిటి

**22. ఎవరికి అనుకూలంగా ప్రతిఫలం మార్పడములో ఆధునిక సాంకేతిక విధానం ఉపయోగపడుతుంది?**
ఎ. చిన్న కమతాలు బి. మధ్య కమతాలు
సి. పెద్ద కమతాలు డి. పైవేవీ కావు

**23. కోనేరు రంగారావు కమిటి నివేదిక ప్రధానంగా క్రింది వానితో సంబంధం కలిగి ఉంది.**
ఎ. గరిష్ట పరిమితుల మిగులు భూమి
బి. ప్రభుత్వ అసైన్డ్ నిర్ణయించిన భూమి
సి. జాతి తెగల సంస్కరణలు
డి. షెడ్యూలు కులాల సలంస్కరణలు

**24. తెలంగాణలో అధిక సంఖ్యలో ఉన్న వ్యవసాయ కమతాలు**
ఎ. సన్నకారు రైతులది
బి. సన్నకారు మరియు చిన్నరైతులది
సి. చిన్న మరియు మాధ్యమిక రైతులవి
డి. పెద్ద మరియు మాధ్యమిక రైతులవి

**25. తెలంగాణలో మధ్యవర్తుల తొలగింపును క్రింది చట్టం వలన అమలు చేసారు?**
ఎ. రైతువారీ చట్టం, 1948
బి. జాగీర్‌దార్ చట్టం 1949
సి. కౌలు, వ్యవసాయ భూముల చట్టం
డి. ట్రైబల్ చట్టం

**26. హైదరాబాద్ కౌలు వ్యవసాయ చట్టం చేసిన సంవత్సరం?**
ఎ. 1948 బి. 1950
సి. 1956 డి. 1975

**27. గుల్లామక్తా, బెలాయి, సర్వేఖాస్ అనేవి దేనికి సంబంధించినవి**
ఎ. తెలంగాణలో మూడు రకాల కౌలు విధానాలు
బి. తెలంగాణలో మూడు రకాల పన్నులు
సి. తెలంగాణలో మూడు రకాల కౌలుదారులు
డి. పైవి ఏవీ కావు

**28. ఏ కమిటి ప్రకారం షక్మిదార్, అసామి షక్మీదార్ అని రెండు రకాల కౌలుదారులుగా వర్గీకరించారు?**
ఎ. జాగిర్ధారీ కమిటి బి. బరుచీ కమిటి
సి. నిజాం కమిటి డి. రంగారావు కమిటి

**29. క్రింది వాటిని జతపరుచుము**
ఎ. తెలంగాణ నూతన రెవిన్యూ చట్టం 1. 1976
బి. భూసేకరణ చట్టం 2. 1973
సి. పట్టణ భూ గరిష్ట పరిమితి చట్టం 3. 2020
డి. వ్యవసాయ కమతాల గరిష్ట పరిమితి చట్టం 4. 2017
ఎ. 3,4,2,1 బి. 1,2,3,4
సి. 3,4,1,2 డి. 4,3,2,1

**30. ఆర్.ఓ. ఆర్. అనగా**
ఎ. రైట్ ఆఫ్ రైట్ బి. రికార్డ్ ఆఫ్ రైట్
సి. రికార్డ్ ఆఫ్ రికార్డ్ డి. రికార్డ్ ఆర్ రైట్

**జవాబులు :** 1)ఎ, 2)డి, 3)సి, 4)డి, 5)బి, 6)ఎ, 7)ఎ, 8)బి, 9)సి, 10)బి, 11)ఎ, 12)డి, 13)ఎ, 14)డి, 15)ఇ, 16)బి, 17)ఇ, 18)డి, 19)ఎ, 20)డి, 21)ఎ, 22)ఇ, 23)ఎ, 24)సి, 25)బి, 26)బి, 27)ఎ, 28)బి, 29)సి, 30)బి




ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

### రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజీ




### సూక్ష్మజీవ ప్రపంచం

**1. క్రింది వానిని జతపరచండి**

1. ఎ.వి. ల్యూవెన్‌హుక్ — ఎ. కణవిభజన
2. జాన్సన్ — బి. కణత్వచం
3. రుడాల్ఫ్ విర్కోని — సి. ఎర్రరక్తకణం
4. రాబర్ట్‌హుక్ — డి. సంయుక్త సూక్ష్మదర్శిని
ఇ) కణం

1. డి,సి,ఎ,సి　　2. సి,డి,ఎ,ఇ
3. డి,బి,ఎ,సి　　4. సి,డి,బి,ఇ

**2. క్రింది వాటిలో సంయుక్త సూక్ష్మదర్శినిలో చూడగలిగలేని నిర్మాణాలేవి?**

1. కణకవచం, రిక్తికలు
2. అంతర్జీవద్రవ్యజాలం, రిక్తికలు
3. కేంద్రకం, కణకవచం
4. కణద్రవ్యం, రిక్తికలు

3. క్రింది వాటిలో భిన్నం అయిన నిర్మాణం ఏది?

1. రక్షక కణాలు　　2. లేతకాండం
3. వేర్లలోని కణం　　4. పత్రాంతర కణం

**4. సరి అయిన జతను గర్తించండి.**

ఎ. ఫెలిస్ ఫాంటానా – ఉపకళా కణజాలం
బి. విర్కోని – సంయుక్త సూక్ష్మదర్శిని
సి. రాబర్ట్ బ్రౌన్ – కేంద్రకం
డి. ష్లీడన్, ష్వాన్ – కణవిభజన

1. సి మాత్రమే
2. డి మరియు సి　　3. ఎ మరియు సి
4. బి మరియు సి

**5. రాబర్ట్ బ్రౌన్ కేంద్రకాన్ని గుర్తించిన నిర్మాణం ఏది?**

1. జంతువుల ఉపకళ కణజాలం
2. ఆర్కిడ్ మొక్కల పత్రంతార కణజాలం
3. ఆర్కిడ్‌ల వేరు కణం
4. ఆర్కిడ్‌ల బాహ్య చర్మకణం

**6. ఆకుపచ్చ కాండాలలోని క్రింది ఏ విభాగంలోని ప్రత్యేక కణాలు (నిర్మాణాలు) కిరణజన్య సంయోగక్రియను జరుపుతాయి?**

1. బాహ్యాచర్మం　　2. వల్కలం
3. నాళికాపుంజాలు　　4. దవ్వ

**7. క్రింది వాటిలో ఏకకణ కేంద్రక పూర్వజీవి**


1. ఇశ్చరీషియాకోలై　　2. అమీబా
3. క్లామిడోమోనస్　　4. ఎ ,సి

**8. సైడు తయారీలో భాగంగా పదార్థం రంజనంకు ఉపయోగించని రసాయనం?**

1. అయోడిన్　　2. సాఫ్రనిన్
3. ఫాస్ట్‌గ్రీన్　　4. గ్లిజరిన్

**9. క్రింది నిర్మాణాలను వరుసక్రమంలో అమర్చగా**

1. కణం--కణజాలం--అవయవం--జీవి
2. కణం--అవయవం--కణజాలం--జీవి
3. జీవి--అవయవం--కణం--కణజాలం
4. జీవి--కణం--కణజాలం--అవయవం




**10. క్రిస్టే అనగా**

1. మెటోకాండ్రియా లోపలి త్వచంలోని ముడుతేలు
2. హరితరేణువులోని వర్ణరహిత ద్రవం
3. మైటోకాండ్రియాలోని ఖాళీ ప్రదేశం
4. మైటోకాండ్రియా వెలుపలి త్వచంలోని ముడుతలు

**11. పదార్థాలను కణంలోని ఇతర భాగాలకు రవాణా చేసేముందు తమలో నిల్వ ఉంచుకునే కణాంగం**

1. ప్లాస్మాత్వచం
2. అంతర్జీవ ద్రవ్యజాలం　3 . గాల్జీసంక్లిష్యం
4. లైసోజోమ్‌లు

**12. సగటున ఒకవ్యక్తి సుమారు ఎన్ని కిలోల మృతచర్మాన్ని కలిగి ఉంటారు?**

1. 3 కె.జీ.లు　　2. 1.5 కెజీలు
3. 2 కెజీలు　　4. 2.5 కెజీలు

**13. గ్రీకు భాషలో ఆస్మా అనగా**

1. నెట్టడం　2. వేరు చేయడం　3. రవాణా చేయడం　4 వడపోయడం

**14. సౌరశక్తిని గ్రహించి రసాయనశక్తిగా మార్చే కణాంగం?**

1. మైట్రోకాండ్రియా　　2. గాల్జీసంక్లిష్టం
3. క్లోరోప్లాస్ట్　　4. కేంద్రకం

**15. పెద్దప్రేగులో జరిగే నీరు, లవణాల పునఃశోషణ …….. ఆధారంగా జరుగును.**

1. వ్యాపనం　　2. ద్రవాభిసరణ
3. రివర్స్ ఆస్మోసిస్
4. లవణాలను తొలగించడం (డిసాలినేషన్)

**16. ఊరగాయలను తయారుచేయుటలో ఇమిడి ఉన్న సూత్రం**

1. విసరణ　　2. వ్యతిరేక ద్రవాభిసరణ
3. బాహ్యద్రవాభిసరణ
4. అంతర ద్రవాభిసరణ

**17. క్రింది వాటిలో ప్లాస్మా త్వచం విధి కానిది**

1. యాంత్రిక అవరోధం　　2. ద్రవాభిసరణ
3. వ్యాపనం　　4. ఎండోసైటోసిస్

**18. ఎంత ద్రావణి (నీరు)లో కరిగించిన ద్రావిత పరిమాణం దాని గాఢతగా పరిగణిస్తారు?**

1. 10 ఎమ్ఎల్　　2. 1000 ఎమ్ఎల్
3. 100 ఎమ్ఎల్
4. నీటి పరిమాణంకు సంబంధం లేదు.

**19. క్రింది శాస్త్రవేత్తలను వారి ఆవిష్కరణ కాలాలు ఆధారంగా వరుస క్రమంలో అమర్చగా**

1. ఎ.వి. ల్యూవెన్‌హుక్　　2. రాబర్ట్‌హుక్
3. జాన్సన్　　4. రాబర్ట్ బ్రౌన్

1. 3,2,1,4　　2. 2,3,1,4
3. 1,2,3,4　　4. 4,3,2,1

**20. రాబర్ట్ బ్రౌన్ కేంద్రకాన్ని గుర్తించిన నిర్మాణం ఏది?**

1. జంతువుల ఉపకళ కణజాలం
2. ఆర్కిడ్ మొక్కల పత్రాంతర కణజాలం
3. ఆర్కిడ్‌ల వేరు కణం
4. ఆర్కిడ్‌ల బాహ్య చర్మకణం

**21. కేంద్రకానికి సంబంధించి సరికాని అంశం**

1. ఎర్రరక్త కణాలు కేంద్రక రహిత కణాలు
2. లామా (ఎర్రకణ) ఎర్రరక్త కణంలో కేంద్రకం ఉంటుంది.
3. దారు కణాలు కేంద్రకయుత కణాలు
4. పోషక కణజాలంలోని చాలనీ నాళాలు. కేంద్రకం కల్గి ఉంటాయి.

**జవాబులు :**

1)2, 2)2, 3)3, 4)3, 5)4, 6)2, 7)1, 8)4, 9)1, 10)1, 11)3, 12)3, 13)1, 14)3, 15)2, 16)3, 17)3, 18)3, 19)1, 20)4, 21)4

D. Sai Sree Reddy
Content Writer



# విద్య, ఉద్యోగ సమాచారం




### టీజీ లాసెట్ నోటిఫికేషన్

తెలంగాణలో న్యాయశాస్త్ర కోర్సుల్లో చేరేందుకు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి లాసెట్, పీజీ లాసెట్ నోటిఫికేషన్‌లను ఉస్మానియా విశ్వవిద్యాలయం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లా కాలేజీల్లో 3, 5 సంవత్సరాల ఎల్.ఎల్.బి మరియు ఎల్.ఎల్.ఎం కోర్సుల్లో ప్రవేశాలకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు.

- దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం ఫిబ్రవరి 10, 2026
- దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఏప్రిల్ 1
- దరఖాస్తు సవరణ ప్రక్రియ మే 3 నుంచి మే 8 వరకు
- మే 12 నుంచి హాల్ టికెట్లు జారీ చేస్తారు.
- మే 18వ తేదీన పరీక్ష నిర్వహిస్తారు.

**ఫీజు వివరాలు –** సాధారణ అభ్యర్థులకు రూ. 900, ఎస్సీ/ఎస్టీ/పీహెచ్ అభ్యర్థులకు రూ. 600. PGLCET సాధారణ అభ్యర్థులకు రూ. 1100, ఎస్సీ/ఎస్టీ/పీహెచ్ అభ్యర్థులకు రూ. 900.

మే 18న మొత్తం మూడు సెషన్లలో పరీక్ష జరుగుతుంది. ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 వరకు వేర్వేరు కోర్సులకు షెడ్యూల్ ఖరారు చేశారు. ప్రాథమిక 'కీ'ని మే 23న విడుదల చేసి, జూన్ 5న తుది ఫలితాలను ప్రకటించనున్నారు. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం lawcet.tgche.ac.in సంప్రదించండి.

### ఏపీ ఈఏపీసెట్ 2026

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్, అఫిలియేటెడ్ ప్రొఫెషనల్ ఇంజనీరింగ్ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్ ప్రొఫెషనల్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈఏపీసెట్ నోటిఫికేషన్ విడుదలైంది. జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ (జేఎన్టీయూకే) ఈఏపీసెట్ నిర్వహించనుంది. అర్హులైన అభ్యర్థులు మార్చి 7 వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇంటర్మీడియట్లో ఎంపీసీ లేదా బైపీసీలో ఉత్తీర్ణత పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్లో ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం, ఇతరులకు 45 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలి. ఏపీ ఈఏపీసెట్ 2026లో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఇంజినీరింగ్, బయో-టెక్నాలజీ, బీటెక్ (డెయిరీ టెక్నాలజీ), బీటెక్ (అగ్రికల్చర్ ఇంజినీరింగ్), బీటెక్ (ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ), బీఎస్సీ (అగ్రి)/ బీఎస్సీ (హార్టికల్చర్)/ బీవీఎస్సీ & ఏహెచ్/ బీఎఫ్ఎస్సీ, బీఫార్మసీ, ఫార్మ్.డి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

**ఫీజు వివరాలు –** రిజిస్ట్రేషన్ ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.800, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులు రూ.700, బీసీ అభ్యర్థులు రూ.750 చెల్లించవల్సి ఉంటుంది.

**ముఖ్యమైన తేదీలు..**

- ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 7, 2026.
- రూ 1000 ఆలస్య రుసుముతో: మార్చి 12 వరకు
- రూ.2000 ఆలస్య రుసుముతో: మార్చి 17వరకు
- రూ.4000 ఆలస్య రుసుముతో: మార్చి 21 వరకు
- రూ.10 వేల ఆలస్య రుసుముతో: మార్చి 26 వరకు
- దరఖాస్తు సవరణ తేదీలు: మార్చి 26 నుంచి 28 వరకు
- హాల్టికెట్ల డౌన్లోడ్: ఏప్రిల్ 28 నుంచి
- ఈఏపీసెట్ ఇంజినీరింగ్ పరీక్షలు: మే 12, 15, 18 తేదీల్లో
- అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షలు: మే 19, 20 తేదీల్లో
- ప్రిలిమినరీ పరీక్ష కీ (ఇంజినీరింగ్ అండ్ అగ్రికల్చర్, ఫార్మసీ): మే 23, 2026.
- అభ్యంతరాల స్వీకరణకు చివరి తేదీ: మే 25, 2026.
- ఫలితాల విడుదల తేదీ: జూన్ 1, 2026.

### టీజీ ఈసెట్ 2026 నోటిఫికేషన్

2026-27 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం బీఈ/ బీటెక్/ బీఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ విధానంలో రెండో సంవత్సరంలో ప్రవేశాలకు ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఈసెట్) 2026 నోటిఫికేషన్ విడుదలైంది. అభ్యర్థుల రిజిస్ట్రేషన్ ఫీజు జనరల్ అభ్యర్థులకు రూ.900, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగ అభ్యర్థులకు రూ.500 చొప్పున ఉంటుంది. మే 15న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.

**ముఖ్యమైన తేదీలు..**

- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: ఫిబ్రవరి 9, 2026.
- దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ: ఏప్రిల్ 18, 2026.
- రూ.500 నుంచి రూ.10 వేల వరకు ఆలస్య రుసుముతో దరఖాస్తులు: ఏప్రిల్ 24 నుంచి మే 12 వరకు
- హాల్‌టికెట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: మే 9, 2026.
- ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష తేదీ: మే 15, 2026.

TG intermediate Model Question Papers

# Commerce (First Year)




**MODEL PAPER**

**Time: 3 Hrs COMMERCE-I Marks : 100**

**PART-I**

**SECTION-A**

Answer any TWO of the following questions. 2 x 10 =20

1). Define Partnership and explain its advantages and disadvantages.

2). What are the features of Joint Stock Company.

3). What is business finance ? Explain its need and significance in the business organisation ?

**SECTION-B**

Answer any FOUR of the following the questions. 4 x 5 =20

4). Define the industry and explain any 5 types of industries.

5). What are the features of joint Hindu family business

6). What are the sources of short term Finance.

7). What are the features of MNC'S.

8). Differentiate between a shares and debentures.

9). What are the benefits of E-Business?

**SECTION-C**

Answer any FIVE of the following the questions. 5 x 2 =10

10). What is profession.

11). Entrepot – Trade.

12). What is minimum subscription.

13). Working Capital.

14). Government Company.

15). E-Banking

16). Service Enterprises.

17). Retained Earnings.

**PART – II**

**SECTION-D**

Answer the following question. 1 x 20 = 20

18). Prepare Final accounts from the Trail Balance of M.K. Traders for the year ended 31-03-2024

Trail Balance as on 31-03-2024

| Debit balances | Amount (Rs) | Credit balances | Amount (Rs) |
|---|---|---|---|
| Gas & Coal | 500 | Sales | 52000 |
| Salaries | 5000 | Creditors | 18500 |
| Purchases | 20000 | Capital | 32000 |
| Wages | 7800 | Bills payable | 10000 |
| Carriage | 400 | Interest Received | 2000 |
| Office Expenses | 600 | Bank Over draft | 7000 |
| Commission | 300 | Purchase Returns | 1000 |
| Debtors | 25000 | | |
| Furniture | 5000 | | |
| Machinery | 12000 | | |
| Insurance | 400 | | |
| Bank Balance | 6000 | | |
| Bills Receivable | 2000 | | |
| Cash | 2000 | | |
| Sales Returns | 1500 | | |
| Opening stock | 10000 | | |
| Building | 24000 | | |
| T O T A L | 122500 | | 122500 |

Adjustment:

1). Closing Stock Value Rs. 9,500/-

2). Outstanding wages Rs. 800/-

3). Prepaid Insurance Rs. 100/-

4). Create 5% reserve for Bad debtors.

5).Provide Depreciation on Furniture10% and on Machinery 5%.

**SECTION-E**

Answer any ONE of the following questions. 1 x 10 = 10

19). Prepare three column cash book from the following Transactions:

| 2021 | | Amount (Rs) |
|---|---|---|
| March– 1 | Cash Balance | 24000 |
| | Bank Balance | 16000 |
| March 5 | Cash sales | 8000 |
| March 8 | Cash Deposited in to Bank | 4500 |
| March 10 | Issued Cheque to Varma | 2800 |
| | Discount received | 200 |
| March 15 | Received cash from Kiran | 3600 |
| | And discount allowed | 400 |
| March 16 | Salaries paid by cheque | 1500 |
| March 22 | Cash withdrawn from bank for office use | 2200 |
| March 25 | Cash purchases | 5000 |
| March30 | Rent Paid | 1000 |

20). From the following information prepare Bank Reconciliation statement.

a) Cash book balance Rs. 1200

b) Cheque issued but not presented for payment Rs 1000

c). A cheque deposited but not collected Rs. 2500

d). Interest but not investment's 2000 was collected by bank but no entry made in Cash book.

e). Bank charges debited in the pass book Rs. 200

**SECTION-F**

Answer any TWO of the following questions. 2 x 5 = 10

21). Explain different types of Account along with their debit, credit rules?

22). Prepare Arun Account from the following

| 2020 | | Amount (Rs) |
|---|---|---|
| Feb–1 | Amount due from Arun | 24,000 |
| '' 5 | Goods sold to Arun | 10,000 |
| '' 12 | Goods returned by Arun | 500 |
| '' 14 | Received cheque from Arun | 7,500 |
| '' 15 | Cash received from Arun | 12,000 |
| '' 28 | Arun account settled with 10% discount | |

23). Enter the following Transaction in proper sub sidiary books.

| 2020 | | Amount (Rs) |
|---|---|---|
| Mar-1 | Purchase goods from Vikram | 40,000 |
| '' 5 | Purchase goods from Anil | 9,000 |
| '' 8 | Goods returned to Vikram | 2,000 |
| '' 10 | Goods purchase from Prashanth (Trade Discount 10%) | 5,000 |
| ''12 | Goods returned to Anil | 1000 |

24). What are the errors disclosed by Trail Balance?

**SECTION-G**

Answer any FIVE of the following questions. 5 x2 = 10

25). Define Accounting cycle.

26). What Money Measurement concept?

27). Contra Entry. 28). Over Draft.

29) Suspense account.

30). Journalize the following.

| 2021 | | Amount (Rs) |
|---|---|---|
| Apr– 1 | Started business with cash | 50,000 |
| '' 2 | Purchased goods for cash | 6,200 |
| '' 4 | Salary Paid | 1,000 |
| '' 8 | Sold goods to Rajesh | 14,000 |

31). Record the opening entry from the following as on 01-04-2022

| | |
|---|---|
| Cash | Rs. 20,000 |
| Buildings | Rs. 15,000 |
| Bills Payable | Rs. 14,000 |
| Bills receivable | Rs. 8,000 |
| Creditors | Rs. 12,000 |
| Stock | Rs. 5,000 |

32) Prepare Trail Balance from the following Balances

| | |
|---|---|
| Cash | 32000 |
| Opening Stock | 18000 |
| Furniture | 24000 |
| Creditors | 30000 |
| Debtors | 16000 |
| Bills Payable | 35000 |
| Capital | 45000 |
| Bills Receivable | 20000 |



A.Bikshapathi, M.Com,B.Ed
Sr. Faculty

## అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ విజేత భారత్



అండర్-19 ప్రపంచ కప్‌లో యువ భారత్ చరిత్ర సృష్టించింది. జింబాంబ్వేలోని హరారే వేదికగా జరిగిన తుది పోరులో ఇంగ్లాండ్ జట్టును టీమిండియా చిత్తుగా ఓడించి విశ్వ విజేతగా నిలిచింది. ఏక పక్షంగా సాగిన ఈఫైనల్‌లో భారత జట్టు 100 పరుగుల తేడాతో ఇంగ్లండ్ జట్టును ఓడించి ఆరోసారి ప్రపంచ కప్‌ను ముద్దాడింది.

టాస్ గెలిచిన భారత్ మొదట బ్యాటింగ్ చేసింది. భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కేవలం 80 బంతుల్లో 175 పరుగులు (15 ఫోర్లు, 15 సిక్సర్లు) చేసి ఫైనల్ మ్యాచ్ చరిత్రలోనే అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే(53), అభిజ్ఞాన్ కుందు(40), కాన్షిక్ చౌహాన్ (37), త్రివేది(32), విహాన్ మల్హోత్ర(30) రాణించారు. దీంతో భారత జట్టు 412 పరుగుల భారీ స్కోరు చేసింది.

అనంతరం 412 పరుగుల భారీ లక్ష్య చేదనకు బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 40.2 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. ఫాల్కనర్ సెంచరీ చేసినప్పటికీ క్రమం తప్పకుండా వికెట్లు పడటంతో ఈమాచ్‌లో ఇంగ్లాండ్ 100 పరుగుల వ్యత్యాసంతో ఓడిపోయింది. అంబ్రిష్(3-56),కనిష్క్(2-63), దీపేశ్(2-64) అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లండ్ ఓటమికి బాట వేశారు. వైభవ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు.


**సంక్షిప్త స్కోర్లు** భారత్: 50 ఓవర్లలో 411/9 (సూర్యవంశీ 175, ఆయూశ్ 53, మింటో 3/63, గ్రీన్ 2/49), ఇంగ్లండ్: 40.2 ఓవర్లలో 311 ఆలౌట్(ఫాల్క్‌నర్ 115, అంబరీశ్ 3/56, కనిశ్క 2/63)

ఇటీవల కాలంలో అంతర్జాతీయ క్రికెట్ టోర్నీలలో భారత జట్టు విజేతగా నిలుస్తోంది. రోహిత్‌శర్మ సారధ్యంలో పురుషుల జట్టు, హర్మన్‌ప్రీత్‌కౌర్ సారధ్యంలో మహిళల జట్టు ప్రపంచ కప్ సాధించగా ఆయూశ్ నాయకత్వంలోని యువ భారత్ అండర్-19 క్రికెట్ ప్రపంచ కప్‌లో విజయం సాధించింది.



# TG Intermediate Model Question Papers

# Commerce (Second Year)




**INTERMEDIATE MODEL PAPER**
**COMMERCE**
**SECOND YEAR**
**Time: 3 Hours Maximum Marks: 100**

## PART – A (Commerce)

### SECTION – A

I. Answer any TWO of the following questions 2x10=20

1. Define Stock Exchange. Explain its functions.
2. Explain the features of an Entrepreneur.
3. Explain the principles of Management.

### SECTION – B

II. Answer any FOUR of the following questions 4x5=20

4. Write the differences between the Primary Market and the Secondary Market.
5. What are the various types of Retail Loans? Explain.
6. State the features of Insurance.
7. Explain the special provisions enacted by the Telangana State for MSMEs.
8. Write the differences between International Trade and Internal Trade.
9. Explain the principles of Directing.

### SECTION – C

III. Answer any FIVE of the following questions: 5x2=10

10. Mutual Funds
11. Jobbers
12. RTGS
13. IRDA
14. Drone Entrepreneur
15. Exchange Rate
16. Bonded Warehouses
17. Start-up

### SECTION – E

V. Answer any ONE of the following questions 1x10=10

19. On 1st January 2021, Karthik of Karimnagar consigned goods worth Rs30,000 to Amit of Adilabad. Karthik paid carriage and other expenses of Rs2,000. On 31- 03-2025, Amit sent an Account Sales with the following information:

(a) 50% of the goods were sold for Rs. 25,000.
(b) Amit incurred expenses of Rs. 3,000.
(c) Amit is entitled to receive commission @6% on sales.

A bank draft was enclosed for the balance due. Prepare the necessary ledger accounts in the books of the consignor.

20. From the following Receipts and Payments Account of Srikalani Nilayam, Nirmal for the year ended 31-03-2025, prepare the Income and Expenditure Account:

| Receipts | Amount | Payments | Amount |
|---|---|---|---|
| To Balance b/d | 2,500 | By Salaries | 3,000 |
| To Subscriptions (2024) | 200 | By Entertainment Expenses | 1,600 |
| To Subscriptions (2025) | 4,500 | By General Expenses | 600 |
| To Subscriptions (2026) | 400 | By Investments | 2,000 |
| To Entertainment Receipts | 2,080 | By Printing | 1,400 |
| To Sale of Old Furniture | | | |
| (Book Value Rs.200) | 320 | By Furniture | 800 |
| | | By Balance c/d | 600 |
| Total | 10,000 | Total | 10,000 |

Additional Information:
1) Outstanding Salaries: Rs.500
2) Subscriptions outstanding for 2025: Rs1,000
3) Depreciate Furniture by 10%

### SECTION – F

VI. Answer any TWO of the following questions: 2x5=10

21. Ram bought a Plant and Machine on 01-04-2017 for ?50,000. Depreciation is to be provided @10% under the Straight Line Method. On 31-03-2020, the plant was sold for Rs.16,000. Assuming that the accounts are closed at the end of each financial year, Prepare the Plant & Machinery Account.

22. From the following details, prepare the Receipts and Payments Account:

- Opening balance of Cash: Rs. 15,000
- Opening Bank Balance: Rs. 45,000
- Subscriptions collected: Rs. 8,000
- Entertainment show receipts: Rs. 4,000
- Entrance fees received: Rs.2,000
- Computer purchased: Rs.3,000
- Tournament expenses: Rs.3,000
- Entertainment show expenses:Rs.1,800
- Paid for periodicals: Rs.1,200
- Salaries paid: Rs.1,200
- Rent paid: Rs.4,000
- Cash in hand at close: Rs. 1,800

23. Explain any five advantages of Computerised Accounting.
24. Write the differences between Consignment and Sale. SECTION – G

VII. Answer any FIVE of the following questions: 5x2=10

25. What is Obsolescence?
26. What is the Diminishing Balance Method?
27. What is Del Credere Commission?
28. What are Donations?
29. What is Ratio of Gaining?
30. X and Y are partners sharing profits and losses in the ratio 3:2. They decide to admit Mr. Z for 1/5 share in profits. Calculate the new profit-sharing ratio of X, Y and Z.
31. What is Zoho Books?
32. What is Vyapar?



**G. Chiranjeeva Rao**
Sr.Faculty,
Hanumakonda

**పాఠకులకు గమనిక**

ఫిబ్రవరి 4వ తేదీ ప్రజ్ఞ సంచికలో ఇంటర్మీడియట్ మోడల్ పేపర్లు అందిస్తున్నందున ప్రతి వారం రెగ్యులర్‌గా వచ్చే శీర్షికలను ప్రచురించలేక పోతున్నాం. పాఠకులు గమనించగలరు.

## PART – B (Accounts)

### SECTION – D

IV. Answer the following question: 1x20=20

18. X and Y are partners sharing profits and losses in the ratio of 3:2. Their Balance Sheet as on 31-03-2020 is as follows:

| Liabilities | Amount(Rs) | Assets | Amount (Rs) |
|---|---|---|---|
| Sundry Creditors | 1,50,000 | Cash at Bank | 2,00,000 |
| Bills Payable | 2,00,000 | Sundry Debtors | 2,00,000 |
| General Reserve | 1,00,000 | Stock | 3,00,000 |
| Capital – X | 4,00,000 | Furniture | 1,00,000 |
| Capital – Y | 3,00,000 | Machinery | 1,00,000 |
| | | Land & Buildings | 2,50,000 |
| Total | 11,50,000 | Total | 11,50,000 |

They decided to admit Mr. Z into the partnership by giving him 1/4 share in future profits on the following conditions:

- Z will bring ?2,50,000 as capital and ?1,00,000 as goodwill in cash.
- Stock and Furniture are to be depreciated by 10%.
- Create a provision for doubtful debts @10% on Sundry Debtors.
- Land & Buildings are to be appreciated by 20%.

Prepare the necessary ledger accounts and show the new Balance Sheet.

## మార్కులపైన మాత్రమే దృష్టిపెట్టొద్దు...మనసు పెట్టి చదవండి...

పరీక్షలకు ముందు విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించే ఉద్దేశంతో నిర్వహించిన 'పరీక్షా పే చర్చ–2026' తొమ్మిదో ఎడిషన్లో భాగంగా చిన్నారులకు ప్రధాని మోదీ పలు సూచనలు చేశారు. పరీక్షలు పండుగల లాంటివని, వాటిని భారంగా భావించ వద్దని ప్రధాని అన్నారు. కేవలం మార్కులపైన మాత్రమే దృష్టిపెట్టి చదవద్దని, జీవితాన్ని మెరుగు పర్చుకోవడం కోసం చదవాలని సూచించారు. కంఫర్టా ఉండాలనుకోవడం కరెక్ట్ కాదని కంఫర్ట్ జోన్స్ జీవితాన్ని తీర్చిదిద్దలేవని చెప్పారు. అందరి సలహాలు తీసుకోవాలని, కానీ మీకు నచ్చిన విధంగా మీ జీవన విధానాన్ని మలుచుకోవాలని ప్రధాని సూచించారు. మీ పేరెంట్స్, టీచర్స్, తోటి విద్యార్థులు ఏమంటున్నారనేది విషయం కాదని, వారి సూచనలు మనసులో పెట్టుకుని మీకు నచ్చిన దారిలో నడవాలని అన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీలోని తన నివాసానికి వచ్చిన విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. గత ఏడాది అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థుల్లో ఒక్కరి పేరైనా మీకు గుర్తుందా..? అని ఈ సందర్భంగా ప్రధాని ప్రశ్నించారు. అందుకు విద్యార్థులు బదులిస్తూ 'లేదు' అనే సమాధానం ఇచ్చారు. మళ్లీ ప్రధాని స్పందిస్తూ.. 'మార్కులకు ఉన్న ప్రాధాన్యం అంతే.. అప్పటికప్పుడు బాగా పొగుడుతారు. ఆ తర్వాత కొద్దికాలానికే మర్చిపోతారు. కాబట్టి మార్కుల కోణంలో కాకుండా జీవితాన్ని మెరుగుపర్చుకునే కోణంలో విద్యాభ్యాసం చేయాలి' అని సూచించారు. కేవలం మార్కులపైనే కాకుండా జీవితాన్ని మెరుగుపరుచుకో వడంపై దృష్టి పెట్టండి" అని విద్యార్థులకు ప్రధాని మోదీ సూచించారు.




"మనం ఎంచుకున్న లక్ష్యం చేరుకోగలిగేలా ఉండాలి. కానీ సుల భంగా సాధించగలిగేదిగా ఉండకూ దదు. ముందుగా పూర్తి ఏకాగ్రతతో మనసును అదుపులో పెట్టుకోండి. తర్వాత చదవాల్సిన అంశాలపై దృష్టి నిలిపితే విజయం ఎప్పుడూ మీ వెంటే ఉంటుంది" అని మోదీ సూచించారు.

## డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్.,

# జాగ్రఫీ



**రామ్‌సర్ సైట్**

❍రామ్‌సర్ సైట్ (Ramsar Site) అంటే అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఒక చిత్తడి నేల (Wetland). జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మరియు పర్యావరణ సమతుల్యతను కొనసాగించడానికి వీటిని ప్రత్యేకంగా గుర్తిస్తారు.

**రామ్‌సర్ కన్వెన్షన్:**

❍ 1971 ఫిబ్రవరి 2న ఇరాన్‌లోని రామ్‌సర్ నగరంలో చిత్తడి నేలల పరిరక్షణ కోసం జరిగిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం ఈ సైట్‌లను గుర్తిస్తారు.

❍ ఈ ప్రాంతాలు వలస పక్షులకు, అంతరించిపోతున్న జంతు జాతులకు మరియు అరుదైన వృక్షజాలానికి ప్రధాన ఆవాసాలుగా ఉంటాయి. ఇవి వరదలను నియంత్రించడంలో మరియు భూగర్భ జలాల పునరుద్ధరణలో కీలక పాత్ర పోషిస్తాయి.

❍2026 ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం (ఫిబ్రవరి2) సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త సైట్లను ప్రకటించింది. ఈ క్రమంలో మొత్తం సంఖ్య 96 నుండి 98కి పెరిగింది.

**ఇటీవల చేరిన 97,98వ సైట్లు :**

❍97వ సైట్ - పాట్నా పక్షుల సంరక్షణ కేంద్రం. ఏటా జిల్లా, ఉత్తరప్రదేశ్.

❍98వ సైట్ - చారీ-ధండ్, కచ్ జిల్లా, గుజరాత్.

**చారీ-ధండ్ :**

❍ ఇది కచ్ ఎడారి ప్రాంతంలోని ముఖ్యమైన చిత్తడి నేల. ఇక్కడ ఫ్లెమింగోలు, క్రేన్‌లు వంటి వేలాది వలస పక్షులు కనిపిస్తాయి.

పాట్నా పక్షుల సంరక్షణ కేంద్రం :

❍ ఇది ఉత్తరప్రదేశ్‌లో అతిచిన్న సంరక్షణ కేంద్రాలలో ఒకటి. కానీ ప్రతి శీతాకాలంలో 60,000 కంటే ఎక్కువ పక్షులకు ఆశ్రయం ఇస్తుంది.

**ర్యాంకింగ్ :** ప్రస్తుతం రామ్సర్ సైట్ల సంఖ్యలో భారతదేశం ఆసియాలో మొదటి స్థానంలో, ప్రపంచవ్యాప్తంగా మూడవ స్థానంలో (యుకె, మెక్సికోల తర్వాత) ఉంది.

❍ ప్రస్తుతం భారతదేశంలో తమిళనాడు (20 సైట్లు) అత్యధిక రామ్సర్ సైట్లు కలిగిన రాష్ట్రంగా కొనసాగుతోంది.



**భారతదేశంలో:**

❍ జనవరి 2026 నాటికి భారతదేశంలో మొత్తం 98 రామ్‌సర్ సైట్‌లు ఉన్నాయి.

**తెలుగు రాష్ట్రాలలో:**

❍ ఆంధ్రప్రదేశ్‌లోని కొల్లేరు సరస్సు ఒక ముఖ్యమైన రామ్‌సర్ సైట్.

**సుందర్బన్ పక్షుల పండుగ**

❍4వ సుందర్బన్ పక్షుల పండుగ (4th Sundarban Bird Festival) పశ్చిమ బెంగాల్‌లోని సుందర్బన్ టైగర్ రిజర్వ్‌లో జనవరి 23 నుండి 27, 2026 వరకు విజయవంతంగా నిర్వహించబడింది.

❍ ఈ ఐదు రోజుల గణనలో మొత్తం 168 జాతులకు చెందిన 30,986 పక్షులు నమోదయ్యాయి. ఇందులో 111 స్థానిక జాతులు మరియు 57 వలస పక్షుల జాతులు ఉన్నాయి.

**అంతరించిపోతున్న జాతులు**

❍ అరుదైన జాతులు గణనలో యూరోసియన్ కర్లేవ్ (Eurasian Curlew), బ్రౌన్-వింగ్డ్ కింగ్‌ఫిషర్ మరియు గ్రేట్ నాట్ వంటి 14 అంతరించిపోతున్న జాతులను గుర్తించారు. తొలిసారిగా వైట్-రంప్ వల్చర్ (White-rumped Vulture) కూడా ఈ పండుగలో కనిపించింది.

❍పశ్చిమ బెంగాల్ అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 36 మంది పక్షుల నిపుణులు ఆరు బృందాలుగా విడిపోయి కోర్, బఫర్ మరియు నివాస ప్రాంతాలలో సర్వే నిర్వహించారు.

❍ఈ కార్యక్రమం ప్రారంభ మరియు ముగింపు సమావేశాలు సజ్నేఖాలి బీట్ కాంప్లెక్స్ (Sajnekhali Beat Complex) వద్ద జరిగాయి.

❍ సుందర్‌బన్ టైగర్ రిజర్వ్ పశ్చిమ బెంగాల్ అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఐదు రోజుల కార్యక్రమంలో 168 జాతుల పక్షులను గుర్తించారు. 36 మంది పక్షుల నిపుణులు (ఆర్నిథాలజిస్ట్) బృందాలుగా ఏర్పడి సుందర్బన్ కోర్, బఫర్ మరియు నివాస ప్రాంతాలలో దాదాపు 30,986 పక్షులను నమోదు చేసారు.

**1.రామ్‌సర్ సైట్‌కు సంబంధించి ఈ క్రింది వానిలో సరైనదేది**

ఎ) రామ్‌సర్ సైట్ అంటే అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఒక చిత్తడి నేల

బి) పర్యావరణ సమతుల్యతను కొనసాగిస్తాయి

సి) వలస పక్షులకు, అంతరించిపోతున్న జంతు జాతులకు ఆవాసాలు

డి) పైవన్నీ సరైనవే (డి)

**2. భారతదేశంలో అత్యధిక రామ్సర్ సైట్లు కలిగిన రాష్ట్రం ఏది**

ఎ) తమిళనాడు

బి) ఆంధ్ర ప్రదేశ్

సి) కర్ణాటక

డి) ఉత్తర ప్రదేశ్

జవాబు - (ఎ)



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ:9849972622




## భారత రాష్ట్రపతి ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. రాష్ట్రపతి శాసనాధికారాలకు సంబంధించి క్రింది ప్రకటనలను పరిశీలించండి.**

1. సాధారణ ఎన్నికల అనంతరం మొదటి సమావేశంలో మరియు ప్రతి సంవత్సరం మొదటి సమావేశంలో పార్లమెంటును ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తాడు.

2. పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులపై లేదా ఇతర విషయాలపై రాష్ట్రపతి సందేశాలు పంపగలడు.

3. లోక్‌సభలో స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులు ఖాళీగా ఉన్నప్పుడు, రాష్ట్రపతి ఒక లోక్‌సభ సభ్యుడిని అధ్యక్షత వహించేందుకు నియమించగలడు.

4. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవలలో విశేష అనుభవం ఉన్న 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తాడు.

5. ఆంగ్లో-ఇండియన్ సముదాయం నుండి ఇద్దరు సభ్యులను రాష్ట్రపతి లోక్‌సభకు నామినేట్ చేయగలడు.

సరైనవి ఏవి?

A) 1, 2, 3 మాత్రమే

B) 1, 2, 3, 4 మాత్రమే

C) 1, 2, 3, 4, 5

D) 2, 3, 4 మాత్రమే

సరైన జవాబు

B) 1, 2, 3, 4 మాత్రమే

**2. రాష్ట్రపతి ఆర్థిక అధికారాలకు సంబంధించి క్రింది ప్రకటనలను పరిశీలించండి.**

1. మనీ బిల్లులు రాష్ట్రపతి ముందస్తు అనుమతితోనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి.

2. వార్షిక ఆర్థిక ప్రకటనను (కేంద్ర బడ్జెట్) పార్లమెంట్ ముందు ఉంచిస్తాడు.

3. రాష్ట్రపతి సిఫార్సు లేకుండా గ్రాంట్ డిమాండ్ చేయరాదు.



4. అనుకోని ఖర్చుల కోసం కాంటింజెన్సీ ఫండ్ నుండి ముందస్తు నిధులు మంజూరు చేయగలడు.

సరైనవి ఏవి?

A) 1, 2 మాత్రమే B) 1, 2, 3 మాత్రమే

C) 1, 2, 3, 4 D) 2, 3, 4 మాత్రమే

సరైన జవాబు

C) 1, 2, 3, 4

**3. రాష్ట్రపతి ప్రకటించగల అత్యవసర పరిస్థితులకు సంబంధించి క్రింది ప్రకటనలను పరిశీలించండి.**

1. జాతీయ అత్యవసర పరిస్థితి ఆర్టికల్ 352 ప్రకారం ప్రకటించబడుతుంది.

2. రాష్ట్రపతి పాలనను ఆర్టికల్ 356 మరియు 365 ప్రకారం అమలు చేస్తారు.

3. ఆర్థిక అత్యవసర పరిస్థితి ఆర్టికల్ 360 ప్రకారం ప్రకటించబడుతుంది.

4. ఈ మూడు అత్యవసర పరిస్థితులన్నింటినీ ప్రకటించే అధికారం రాష్ట్రపతికే ఉంటుంది.

సరైనవి ఏవి?

A) 1, 2 మాత్రమే B) 1, 3 మాత్రమే

C) 1, 2, 3 మాత్రమే D) 1, 2, 3, 4

సరైన జవాబు

D) 1, 2, 3, 4

**4. రాష్ట్రపతి వీటో అధికారాల రకాలకు సంబంధించిన క్రింది ప్రకటనలను పరిశీలించండి.**

1. అబ్సల్యూట్ వీటో (Absolute Veto) -- శాసనసభ ఆమోదించిన బిల్లును పూర్తిగా తిరస్కరించడం.

2. క్వాలిఫైడ్ వీటో (Qualified Veto) -- శాసనసభ అధిక మెజారిటీతో మళ్లీ ఆమోదిస్తే అధిగమించగల వీటో.

3. సస్పెన్సివ్ వీటో (Suspensive Veto) - సాధారణ మెజారిటీతో మళ్లీ ఆమోదిస్తే అధిగమించగల వీటో.

4. పాకెట్ వీటో (Pocket Veto) - బిల్లుపై ఎటువంటి చర్య తీసుకోకుండా నిరవధికంగా పెండింగ్ లో ఉంచడం.

సరైనవి ఏవి?

A) 1, 2, 3 మాత్రమే B) 1, 2, 4 మాత్రమే

C) 1, 2, 3, 4 D) 2, 3, 4 మాత్రమే

సరైన జవాబు

C) 1, 2, 3, 4

**5. కింది వాక్యాలలో సరికానిదానిని ఎంచుకోండి**

A) భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 56 ప్రకారం రాష్ట్రపతి తన పదవిని స్వీకరించిన తేదీ నుంచి ఐదు సంవత్సరాలు పదవిలో ఉంటారు.

B) ఐదు సంవత్సరాల కాలం పూర్తికాకముందే రాష్ట్రపతి ఉపరాష్ట్రపతికి రాజీనామా పత్రం సమర్పించి పదవి నుంచి తప్పుకోవచ్చు.

C) రాష్ట్రపతిని మహాభియోగ ప్రాతిపదికన తొలగింపు (Impeachment) ప్రక్రియ ద్వారా పదవి నుంచి తొలగించుటకు సుప్రీంకోర్టు అనుమతి పొందాలి.

D) ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తైన తర్వాత కూడా తన ఉత్తరాధికారి పదవిలోకి వచ్చే వరకు రాష్ట్రపతి పదవిలో కొనసాగవచ్చు.

సరైన జవాబు

C) రాష్ట్రపతిని మహాభియోగ ప్రాతిపదికన తొలగింపు (Impeachment) ప్రక్రియ ద్వారా పదవి నుంచి తొలగించుటకు సుప్రీంకోర్టు అనుమతి పొందాలి.



**సత్య ఇర్గదిండ్ల**
**9177323403**

సూర్య
బుధవారం | ఫిబ్రవరి 11 | 2026

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఫిబ్రవరి 1 - ఫిబ్రవరి 7**

- టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు గ్రామీ అవార్డు లభించింది. 'మెడిటేషన్స్: ద రిఫ్లెక్షన్స్ ఆఫ్ హిస్ హోలీనెస్ ద దలైలామా' పేరుతో ఆయన చేసిన ప్రసంగ ఆల్బంకు ఈ గౌరవం దక్కింది. దీనిపై చైనా తన నిరసన వ్యక్తం చేసింది.
- ప్రపంచంలో ఏ దేశం నుంచైనా చమురును కొనే స్వేచ్ఛ భారతదేశానికి ఉందని, విభిన్న ముడి చమురు సరఫరాదారులను ఆశ్రయించడం భారత్‌కు కొత్త కాదని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వ్యాఖ్యానించారు.
- దుబాయ్‌లో డ్రైవర్ రహిత ట్యాక్సీని ప్రారంభించారు. స్మార్ట్ మొబిలిటీ ఎకో సిస్టంలో భాగంగా తయారు చేసిన పూర్తి స్వయంప్రతిపత్తి గల ఆర్టీ 6 ట్యాక్సీ వాహనాలను ప్రారంభించారు.
- గత సంవత్సరం అమెరికా నుంచి 3,800 మంది కిపైగా భారతీయులను ఆ దేశం బహిష్కరించినట్టు భారత ప్రభుత్వం వెల్లడించింది.
- అమెరికా-రష్యా చేసుకున్న అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం గడువు ఈ నెల 5తో ముగిసింది.
- అమెరికా చేసే ఎటువంటి దాడి అయినా పశ్చిమాసియాలో ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ సుప్రీం నాయకుడు ఖమేనీ హెచ్చరించారు.
- బంగ్లాదేశ్లో పేరున్న హిందూ నేతల్లో ఒకరైన అవామీ లీగ్ నేత, మాజీమంత్రి రమేశ్ చంద్రసేన్(85) పోలీసు కస్టడీలో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు.
- మ్యాన్‌హోల్స్ మూతల చోరీని అరికట్టేందుకు పాకిస్తాన్ లోని పంజాబ్ ప్రావిన్స్ ఓ కొత్త చట్టాన్ని తీసుకొచ్చింది. దీని ప్రకారం, ఈ మూతలను చోరీ చేసే వారికి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష రూ.50 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది.
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ మలేషియా పర్యటన సందర్భంగా మలేషియా ప్రధాని ఇబ్రహీంతో చర్చలు జరిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ అంశాలపై ఇద్దరి మధ్య జరిగిన చర్చలతో పలు కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి.
- భూమిపై కంటే అంతరిక్షంలో డేటా సెంటర్ల ఏర్పాటు సులభమని మరో మూడేళ్లల్లో అంతరిక్షంలో డేటా సెంటర్ల ఏర్పాటు సాధ్యమని ఎలాన్ మస్క్ అన్నారు.

## రాష్ట్రీయం

**ఫిబ్రవరి 1 - ఫిబ్రవరి 7**

- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ పైలాన్‌ను ఆవిష్కరించారు
- క్వాంటమ్ కంప్యూటింగ్, అల్గారిథమ్స్, సాఫ్ట్వేర్, హార్డ్వేర్, సెక్యూరిటీ, క్వాంటమ్ సెన్సింగ్, క్వాంటమ్ బయో ఫౌండ్రీ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఐక్యూ లీప్, ట్రై క్వాంటా ల్యాబ్స్, క్యూబిట్ ఫోర్స్, సహా 15 సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది.
- దేశంలో ఏఐ హబ్గా విశాఖపట్నం గుర్తింపు పొందుతుందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు.
- టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు స్వీకరించారు.







- మానవ అవసరాలు, సమస్యలను లోతుగా అర్థం చేసుకుని పరిష్కారాల రూపకల్పనకు దోహదపడే యూజర్ రీసెర్చ్‌కోసం దేశంలోనే తొలిసారి ఇగ్నైట్-2026 కాన్ఫరెన్స్ హైదరాబాద్లో నిర్వహించారు.
- ఆసియా ఖండంలో అత్యంత కీలకమైన, లైఫ్ సైన్సెస్ అండ్ హెల్త్ టెక్నాలజీకి సంబంధించిన బయో ఏషియా-26 సదస్సు హైదరాబాద్‌లో నిర్వహిస్తారు.

## జాతీయం

**ఫిబ్రవరి 1 - ఫిబ్రవరి 7**

- మధ్య శ్రేణి బాలిస్టిక్ క్షిపణి అగ్ని-3ని భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా చాందిపూర్ లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ పరీక్ష నిర్వహించారు.
- భారతదేశంలో పేద బస్తీల్లో గోడలనే తరగతి గదులుగా మార్చిన 'రూబల్ నాగి' 'గ్లోబల్ టీచర్ ప్రైజ్' అందుకున్నారు. దుబాయ్‌లో నిర్వహించిన వరల్డ్ గవర్నమెంట్స్ సమ్మిట్ వేదికలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. అవార్డుతోపాటు మిలియన్ డాలర్లు (సుమారుగా రూ.9 కోట్లు) నగదు ఆమెకు బహుమతిగా దక్కింది.
- కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన 'వీబీ జీ రామ్ జీ' చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ కేరళ అసెంబ్లీ ఓ తీర్మానాన్ని ఆమోదించింది.
- దేశంలోని ప్రయాణికులు, ట్యాక్సీలు నడిపేవారి కోసం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రూపొందిన భారత్ ట్యాక్సీ యాప్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా. ప్రారంభించారు.
- జాతుల వైరంతో అల్లాడిపోయిన మణిపూర్లో రాష్ట్రపతి పాలన తొలగిపోయింది. మణిపూర్ ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకుడు వై ఖేమ్చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు.




- భారత పౌరుల భద్రత కోసం యూఐడీఏఐ ఆధార్ నెంబర్, బయోమెట్రిక్ డేటాను షేర్ చేయకుండానే మన ఐడెంటిటీని నిర్ధారించే కొత్త ఆధార్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.
- షోలాపూర్ మేయర్‌గా తెలుగు వ్యక్తి వినాయక్ రామకృష్ణ కొండ్యాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- ముంబై మేయర్ అభ్యర్థిగా మహారాష్ట్రలోని అధికార మహాయుతి కూటమి బీజేపీ నుంచి కార్పొరేటరుగా గెలిచిన రీతూ తావడేను ఎంపిక చేసింది.
- భారత్-అమెరికా వాణిజ్య సంబంధాల్లో కీలక మలుపు చోటుచేసుకుంది. రెండు దేశాల మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారవడంతో సుంకాలు భారీ తగ్గనున్నాయి. భారత్ నుంచి పండ్లు, కూరగాయలు, టీ, కాఫీ, జనరిక్ ఔషధాలు, విమాన విడిభాగాలు, పలు రకాల వాహన విడిభాగాలు వంటివాటిపై అమెరికా సుంకాలను సున్నాకు తగ్గించనుంది.దీంతో ఈ ఉత్పత్తుల ఎగుమతులు భారీగా పెరుగుతాయి.
- భారత్ ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేయతలపెట్టిన ఐదోతరం స్టెల్త్ యుద్ధ విమానం 'ఆమ్కా (అడ్వాన్స్డ్ మీడియం కాంబాట్ ఎయిర్క్రాఫ్ట్)' ప్రాజెక్టు హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) అర్హత సాధించలేక పోయింది.
- భారత్, అమెరికా మధ్య జరిగి వాణిజ్య ఒప్పందాన్ని 'ఈ శతాబ్దపు అతిపెద్ద ఒప్పందం'గా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు.
- ప్రముఖ రచయిత, కవి, అనువాదకుడు వీవీబీ రామారావు మరణించారు.
- బాక్సమ్ ఎలీట్ ఇంటర్నేషనల్ టోర్నమెంటులో తెలుగు బాక్సర్ హుస్సాముద్దీన్ కాంస్య పతకం సాధించాడు.
- ఆసియా షూటింగ్ చాంపియన్షిప్లో హైదరాబాద్ షూటర్ ఇషా సింగ్ రెండు పసిడి పతకాలు సాధించింది.
- అండర్-19 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచిన యువ భారత జట్టుకు బీసీసీఐ రూ. 7.5 కోట్లు భారీ నజరానా ప్రకటించింది.
- ఐఫోన్ల తయారీ దిగ్గజం యాపిల్ హైదరాబాద్‌లో రిటైల్ విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతోంది.

---

# కరెంట్ అఫైర్స్

**APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams**

**1. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, పాఠశాలల్లో ఋతుక్రమ ఆరోగ్యం మరియు పరిశుభ్రత ఏ రాజ్యాంగ అధికరణ కింద ప్రాథమిక హక్కు?**

1) అధికరణ 14 2) అధికరణ 19
3) అధికరణ 21 4) అధికరణ 32

జవాబు: 3

**2. భారతదేశంలోని రామ్సర్ (Ramsar) నెట్‌వర్క్‌లో కొత్తగా చేర్చబడిన రెండు చిత్తడి నేలలు ఏవి?**

1) చిల్కా సరస్సు మరియు పాట్నా పక్షుల కేంద్రం
2) పాట్నా పక్షుల సంరక్షణ కేంద్రం మరియు ఛరీ-ధండ్
3) వూలర్ సరస్సు మరియు ఛరీ-ధండ్
4) పాట్నా పక్షుల కేంద్రం మరియు సుందరబన్స్

జవాబు: 2

**3. నాసాకు చెందిన MRO అంగారక గ్రహంపై గుర్తించిన భారీ గొయ్యి (Crater) సుమారు ఏ నగరం అంత పరిమాణంలో ఉంది?**

1) పారిస్ 2) మొనాకో
3) వాటికన్ సిటీ 4) లండన్

జవాబు: 3

**4. ప్రపంచంలోనే మొట్టమొదటి గోల్డ్ రోడ్ (బంగారు రోడ్డు) ఏ నగరంలో నిర్మించబడుతోంది?**

1) రియాద్ 2) దుబాయ్
3) దోహా 4) మస్కట్

జవాబు: 2

**5. తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో మర్రిచెట్టు ఊడల కింద బయటపడిన 900 ఏళ్ల నాటి శివాలయం ఏ రాజు కాలానికి చెందినది?**

1) రాజరాజ చోళుడు
2) కులోత్తుంగ చోళుడు
3) రాజేంద్ర చోళుడు
4) కరికాల చోళుడు




జవాబు: 2

**6. సైబర్ నేరాల నియంత్రణ కోసం కేంద్ర ప్రభుత్వం సంచార్ సాథీ ద్వారా ఎన్ని కోట్ల మొబైల్ నంబర్లను బ్లాక్ చేసింది?**

1) 1.00 కోటి 2) 1.52 కోట్లు
3) 2.10 కోట్లు 4) 0.85 కోట్లు

జవాబు: 2

**7. రాబోయే ఐదేళ్ల పాటు ప్రతి ఏటా భారతదేశానికి ఎంత మొత్తం రుణంగా ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది?**

1) 5-7 బిలియన్ డాలర్లు
2) 8-10 బిలియన్ డాలర్లు
3) 12-15 బిలియన్ డాలర్లు
4) 2-4 బిలియన్ డాలర్లు

జవాబు: 2

**8. ఇటీవల ఏ ఆఫ్రికా దేశంలోని మిలటరీ పాలకులు రాజకీయ పార్టీలపై నిషేధం విధించారు?**

1) సూడాన్ 2) మాలి
3) బుర్కినాఫాసో 4) ఇథియోపియా

జవాబు: 3

**9. ప్రభుత్వ ఉద్యోగులు సోషల్ మీడియా ఖాతాలు తెరవాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి అని ఏ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది?**

1) ఉత్తరప్రదేశ్
2) బీహార్
3) తెలంగాణ
4) పంజాబ్

జవాబు: 2

**10. రెండవ భారత-అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశం** (India-Arab Foreign Ministers Meeting) **ఎక్కడ జరిగింది?**

1) అబుదాబి 2) కైరో
3) న్యూఢిల్లీ 4) మనామా

జవాబు: 3

**11. ఆర్థిక సర్వే 2025-26 ప్రకారం, 2026 ఆర్థిక సంవత్సరానికి (FY-26) అంచనా వేయబడిన వాస్తవ** GDP **వృద్ధి శాతం ఎంత?**

1) 7.0% 2) 7.4%
3) 6.8% 4) 7.3%

జవాబు: 2) 7.4%,

**12. మార్చి 2025 నాటికి ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన** (PMJDY) **కింద మొత్తం ఎన్ని కోట్ల బ్యాంకు ఖాతాలు తెరవబడ్డాయి?**

1) 50.05 కోట్లు 2) 55.02 కోట్లు
3) 36.63 కోట్లు 4) 40.09 కోట్లు

జవాబు: 2) 55.02 కోట్లు,

**13. 16 జనవరి 2026 నాటికి భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు** (Foreign Exchange Reserves) **ఎంతకు పెరిగాయి?**

1) USD 600.5 బిలియన్లు
2) USD 387.6 బిలియన్లు
3) USD 701.4 బిలియన్లు
4) USD 825.3 బిలియన్లు

జవాబు: 3) USD 701.4 బిలియన్లు,

**14. ప్రపంచ వాణిజ్య సేవల ఎగుమతుల్లో భారతదేశ వాటా 2005లో 2 శాతం నుండి 2024 నాటికి ఎంత శాతానికి పెరిగింది?**

1) 1.8% 2) 3.5%
3) 4.3% 4) 5.1%

జవాబు: 3) 4.3%,



**N.Jagadeesh,**
**Content Writer**
**V. J. Study Circle**